



"కనబడింది, కనబడింది" అని రవి అంటున్నా సుజాత కూడా "అవునండి కనబడింది" అని అనేదాకా అతను దాన్ని చూపిస్తూనే ఉన్నాడు

"మరిపుడెలా ?" అంది సుజాత.

నవ్వాడు అతను. "అలా కంగారుపడితే ఎలా? అదుగో ఆ రైలు గేటునుంచి భీమవరంకి ఫోన్ చేశాడు డ్రయివరిప్పుడే. అక్కడినుంచి వేరే ఇంజన్ గాని, మనిషి గాని రావాలట. ఒక్కొరగంట ఆలాచక్కగా ఆ చెట్టు నీడన కూర్చుంటే ఇట్టే కాలక్షేపం అవుతుంది" అని సలహా కూడా ఇచ్చాడతను

"ఏం వెడదామా" అంది సుజాత

"ఎందుకు, కంపార్ట్ మెంట్లో కూర్చుంటే పోలా ?"

"సరదాగా గాలి పీల్చుకోవచ్చునుగద. జీవితమంతా ఫానుగాలిలో విసిగిపోయిందండి బాబు. దేవుడిచ్చిన అవకాశం ఇది!"

"పదండి" అన్నాడు రవి.

వాళ్ళిద్దరూ వెళ్ళనవువైపు చూస్తూ నిలబడ్డాడు వాళ్ళకి ఇంజను గురించి వివరించాడాయన.

దారిలో పంటకాలువ వస్తే దానిని దాటాడు రవి. సుజాత దూకబోయి "అమ్మో" అని వెనకంజ వేసి చేయి చాపింది సాయానికి రవివైపు.

అతనొక్క క్షణం సందేహించి చేయి అందించాడు. చెంగున దూకి అతని మీద పడి "సారి" అంది సుజాత.

నిట్టూర్చి, మళ్ళీ ఇంజను వైపుకి చూపు తిప్పుకున్నాడు ఇందాకటాయన.

"ఇక్కడ కూర్చుందాం. అటు రోడ్డు కనబడుతోంది. ఇటు ఇంజను" అంటూనే కూర్చుని రవివంక చూసి "ఏమిటి సందేహం? నేల బాగానే ఉంది బాబూ.

